క్లుప్తంగా...

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

వెంగళరావునగర్: హైలాంకాలనీ 11కేవీ ఫీడర్, యూసుఫ్‌గూడ సబ్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పోలీస్‌లైన్స్, వాటర్‌ట్యాంక్, గాయత్రీహిల్స్, హైలాంకాలనీ, 12 నుంచి 2 గంటల వరకు ప్లెజెంట్ వ్యాలీ మెయిన్‌రోడ్డు, యూసుఫ్‌గూడ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు బంజారాహిల్స్ సీబీడీ ఏడీఈ శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

- ఐదృష్టి 11కేవీ ఫీడర్, ముఫకంజ సబ్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న మరమ్మతుల కారణంగా రత్నదీప్ సూపర్‌మార్కెట్, ఐ దృష్టిలైన్, హనుమాన్ జంక్షన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.
- పాటిగడ్డ 11కేవీ ఫీడర్ ఎస్–పార్క్ సబ్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాటిగడ్డ క్వార్టర్స్, నూర్‌బాగ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గ్రీన్‌లాండ్స్ సీబీడీ ఏడీఈ చరణ్‌సింగ్ ప్రకటించారు.
- హుడా ఎయిర్‌పోర్ట్, చిరాన్‌పోర్ట్, చికోటి గార్డెన్ 11కేవీ ఫీడర్, ఎయిర్‌పోర్ట్, ఎస్–పార్క్, సబ్‌స్టేషన్ల పరిధిలో జరుగుతున్న మరమ్మతుల కారణంగా హుడాలైన్, చిరాన్‌పోర్ట్ క్లబ్, పాస్‌పోర్ట్ ఆఫీస్, ప్రకాశ్‌నగర్, రాహుల్ బాజాజ్ వెనుకవైపు, చికోటి గార్డెన్స్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ప్రకటించారు.

స్కూల్ మ్యాగజైన్ ఆవిష్కరణ



ఫిలింనగర్: జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యా భవన్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎస్‌కె. జనార్దన్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్కూల్ మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు సాధించిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అకాడమిక్ డైరెక్టర్ రమాదేవి, స్కూల్ ప్రిన్సిపాల్ అరుణశ్రీ పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం



బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార మహోత్సవం కనుల పండువగా జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్కూల్ చైర్మన్ మురళీముకుంద్, ప్రిన్సిపాల్ వరలక్ష్మి జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

బహిరంగ క్షమాపణ చెప్పాలి

పంజగుట్ట: బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిపై అదే పార్టీకి చెందిన నాయకుడు దాడి చేయించడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక పేర్కొంది. మంగళవారం తుమ్మలబస్తీలో రాష్ట్ర అధ్యక్షుడు నరసింహయాదవ్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు మాట్లాడుతూ.. బీజేపీ హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి, ఆమె భర్త రామన్‌గౌడ్‌లు విఠల్‌వడీలోని ఓ జెండా కార్యక్రమంలో పాల్గొని జెండా ఎగరవేస్తుండగా.. ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అనుచరులు రామన్‌గౌడ్‌పై విచక్షణారహితంగా దాడిచేసి గాయపరిచారని ఆరోపిస్తూ.. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంటనే బహిరంగంగా క్షమాపన చెప్పాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర కోశాధికారి శెట్టి ప్రదీప్‌యాదవ్, నగర కార్యదర్శి పూస సత్యనారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, రాజేష్‌యాదవ్, వెంకటేష్ తదితరులున్నారు.

బాలిక అదృశ్యం

కాచిగూడ: ఇంటి నుంచి బయటకు వెళ్లిన మైనర్ బాలిక అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎన్.రామలక్ష్మణరాజు తెలిపిన వివరాల ప్రకారం.. తిలక్‌నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న సోమయ్య రెండో కుమార్తె రమ్య (15) ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. గత కొంత కాలంగా బాలిక మానసిక పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో 10 రోజులుగా స్కూల్‌కు వెళ్లడం లేదు. ఇంట్లో తల్లిదండ్రులు బయటకు వెళ్లిన సమయంలో సోమవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు, బంధుమిత్రులు వివిధ ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో మంగళవారం బాలిక తండ్రి కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బీజేపీ నేత వివేక్ వెంకటస్వామి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



శ్రీరాంనగర్‌లో జెండా ఎగురవేస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



గాయత్రిహిల్స్‌లో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్



కాంగ్రెస్ డీసీసీ ఖైరతాబాద్ అధ్యక్షుడు డాక్టర్ సి. రోహిణ్‌రెడ్డి

మువ్వన్నెల జెండా రెపరెపలు

జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ జోన్ పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కార్పొరేటర్లు, వివిధ పార్టీల సీనియర్ నేతలతో పాటు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

–ఖైరతాబాద్/ జూబ్లీహిల్స్ జోన్ బృందం



యూసుఫ్‌గూడ సాయిరాం గార్డెన్స్‌లో చిన్నారి ..



ఫిలింనగర్‌లో స్వాన్ మోడల్ స్కూల్‌లో ఎస్సై అంజనాయాదవ్



ఉదయ్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీ సరస్వతి స్కూల్ విద్యార్థులు



కార్పొరేటర్ కవితారెడ్డి, మాజీ కార్పొరేటర్ భారతి నాయక్



సాయి స్ఫూర్తి ఎన్‌క్లేవ్‌లో జూబ్లీహిల్స్ సీఐ రవీంద్రప్రసాద్



జూబ్లీహిల్స్‌లో సీఆర్‌పీఎఫ్ సౌత్ సెక్టార్ ఐజీ చారుసిన్హా



ఫిలింనగర్‌లో విద్యార్థుల విన్యాసాలు



బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ సుబ్బయ్య, ఇన్‌స్పెక్టర్ నరేందర్



ఎఫ్ఎన్‌సీసీలో ఆదాయపన్ను శాఖ చీఫ్ కమిషనర్ సందీప్ ప్రకాష్



జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



అశ్విన్ ఆసుపత్రి ఆవరణలో..



సైనిక వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు



చిన్నారులతో బీజేపీ నాయకురాలు కీర్తిరెడ్డి జూటూరు



ఎల్లారెడ్డిగూడలో క్రికెటర్, కాంగ్రెస్ మాజీ ఎంపీ అజారుద్దీన్



యాదగిరినగర్‌లో కార్పొరేటర్ దేదీప్యవిజయ్



వేడుకల్లో ఆశ్రయ్-ఆకృతి బధిర విద్యార్థులు



శ్రీ సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో వెలగపూడి సుధాకర్



బీసీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ వకుళాభరణం



ఖైరతాబాద్ నిషుల్క్ ప్రభాత్ ప్రభుత్వ పాఠశాలలో..



బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉలూమ్ కాలేజీలో..



యూసుఫ్‌గూడలో మాజీ ఎమ్మెల్యే విష్ణు, సురేందర్‌యాదవ్



ఖైరతాబాద్ లైబ్రరీ చౌరస్తాలో విజయారెడ్డి



టీఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి

విద్యార్థులతోనే సమాజంలో మార్పు

వెంగళరావునగర్: సమాజంలో పెనుమార్పులు తీసుకొచ్చి దేశ కీర్తి ప్రతిష్ఠలు ప్రపంచస్థాయికి ఎదిగేలా చేయాల్సిన బాధ్యత నేటితరం విద్యార్థులపైనే ఉందని న్యాయశాఖ రిటైర్డ్ సెక్రటరీ కె.సత్యనారాయణ మూర్తి అన్నారు. మధురానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు, ప్రొఫెసర్ జయశంకర్ జ్ఞాపకార్థం అక్షరజ్యోతి స్కాలర్‌షిప్స్ స్కీం కింద మంగళవారం 129 మంది నిరుపేద విద్యార్థులకు దాదాపు రూ.7 లక్షల స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంకోసం ఎంతోమంది ప్రాణాలను అర్పించారని వారి త్యాగాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. చదువు వల్లే సంస్కారం వస్తుందని, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. కాగా పేదరికం చదువుకు ఆటంకం కాకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతి ఏటా మధురానగర్ అసోసియేషన్ నిరుపేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందజేస్తున్నామన్నారు. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడె సాంబశివరావు, ఎం.కళ్యాణ చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణరాజు, కోశాధికారి ఉప్పలయ్య, రాజన్‌బాబు, హరితారెడ్డి, సుగుణమ్మ, వై.శ్రీనివాసరావు, చంద్రమోహన్, కె.సుగుణ, వెంకట్రావు, చంద్రావతి, రాజేంద్రప్రసాద్, సుధ, జీఎస్ఆర్‌కేవి ప్రసాద్, విశ్వప్రకాష్, వాణి, చారి, జీవీకృష్ణ, రాజగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్స్ అందుకున్న విద్యార్థులు

మద్యం మత్తులో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి జైలు

బంజారాహిల్స్: మద్యం మత్తులో న్యూసెన్స్‌కు పాల్పడుతుండటమే కాకుండా నివాసిత ప్రాంతాల్లో ప్రశాంతతకు భంగం కలిగిస్తూ.. ప్రశ్నించిన పోలీసులను దుర్భాషలాడిన నిందితుడికి 5 రోజుల జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. శ్రీకృష్ణానగర్‌కు చెందిన బి.రుద్రప్ప (26) కొంత కాలంగా మద్యంమత్తులో స్థానికంగా న్యూసెన్స్‌కు పాల్పడుతున్నారు. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అతడిపై కేసు నమోదు చేసి నాంపల్లి పదో ప్రత్యేక మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. నిందితుడికి 5 రోజుల జైలుశిక్ష విధిస్తున్నట్లు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.



నిందితుడు రుద్రప్ప

లాభాల బాటలో ఎస్‌బీఐ

లక్డీకాపూల్: స్టేట్ బ్యాంక్ ఇండియ (ఎస్‌బీఐ) అనేక ఒడిదుగులను ఎదుర్కొని ప్రస్తుతం లాభాల బాటలో పయణిస్తుందని హైదరాబాద్ సర్కిల్ సీబీఎం రాజేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్‌లో వెల్లడించారన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తమ బ్యాంక్ ముందంజలో ఉందన్నారు. ముఖ్యంగా ముద్ర వంటి క్రెడిట్ క్యాంప్‌లను నిర్వహించడంలో ఎస్‌బీఐ తన ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు. జనరల్ మేనేజర్ దేబాషిష్ మిత్ర, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.